# దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

- **లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి**
- **అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం**

విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

6




DD9 వార్త

తెలుగు దినపత్రిక

సోమవారం 23-03-2026





# బంకుల్లో నిల్... బ్లాక్‌లో ఫుల్!

11

- **మంగపేట మండలంలో పెట్రోల్, డీజిల్ సంక్షోభం**
- **బంక్ లకు వెళ్లిన వారికి "స్టాక్ దని"సమాధానం**
- **బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు విక్రయం**
- **గ్యాస్ సిలిండర్ల విషయంలోనూ ఇదే పరిస్థితి**
- **గృహ వినియోగానికి సిలిండర్లు దొరకక ఇబ్బందులు**

## ఇంధన కొరతతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

మంగపేట మండలంలో గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత తీవ్ర రూపం దాల్చింది. బంకులకు వెళ్లిన ప్రజలకు "స్టాక్ లేదు" అనే సమాధానం తప్ప మరొకటి లభించడం లేదు. అయితే ఇదే సమయంలో బ్లాక్ మార్కెట్‌లో మాత్రం ఇంధనం లభ్యత పెరిగి, అది కూడా అధిక ధరలకు అమ్ముడవుతున్న పరిస్థితి స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, ముడి చమురు సరఫరాలో అంతరాయం వంటి కారణాలతో ఇంధన కొరత ఏర్పడినప్పటికీ, స్థానికంగా జరుగుతున్న వ్యవహారాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



మంగపేట, మార్చి22 డీడీ 9 వార్త

## సూడముచ్చటగా.. సురగొండయ్యగుట్ట.. !!



7



6

## ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం

## గోనెపెల్లిలో.. మద్యనిషేధం!!

- **గ్రామస్తులంతా ఏకతాటిపై చేతిలో చేసివేసి ప్రమానం..**
- **గ్రామంలో అమ్మవద్దు,తాగ వ ద్దని తీర్మానం...**
- **అమ్మిన తాగినా ఆ ఇంటికి ప్రభుత్వపథకాలు కట్..**



6

# జెమ్ కో కంపెనీలో సెక్యూరిటీ సిబ్బంది గర్జన!!

- బి. విఠల్ అండ్ కంపెనీ తీరుపై కార్మికుల ఆగ్రహం
- శ్రమ దోపిడీకి అడ్డాగా జెమ్ కో సబ్ కాంట్రాక్ట్
- నియమ నిబంధనలు గాలికి
- కార్మికుల కడుపు కొడుతున్న యాజమాన్యం
- రెండు నెలలకోసారి జీతాలా? ఇదేం న్యాయం?
- వేతనాల్లో కోత - ఈపీఎఫ్ లో మాయాజాలం
- ఐఎన్టియుసి ఆర్జీ 3 ఇంచార్జ్ మబ్బు శంకర్, కిరణ్ రెడ్డి యాజమాన్యానికి హెచ్చరిక



**పెద్దపల్లి బ్యూరో, మార్చి22 (డిడి9 వార్త):** ఆర్జీ 3 పరిధిలోని జెమ్ కో కంపెనీ సబ్ కాంట్రాక్ట్ సంస్థ అయిన బి. విఠల్ అండ్ కంపెనీ (బీవీసి) మోసపూరిత కుట్రలకు బలి అవుతున్న సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్టియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నేడు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మబ్బు శంకర్, కిరణ్ రెడ్డి మాట్లాడుతూ...... మేనేజ్‌మెంట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సెక్యూరిటీ సిబ్బందికి ప్రతి రెండు నెలలకు ఒకసారి మాత్రమే జీతాలు చెల్లిస్తోందని, దీనివల్ల కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని మండిపడ్డారు. అంతేకాకుండా, కార్మికుల వేతనాల నుండి ఈపీఎఫ్ నిధులను కట్ చేస్తున్నప్పటికీ, వాటికి సంబంధించిన లెక్కలను చూపించడం లేదని, ఆ నిధులు ఎక్కడకు వెళ్తున్నాయో స్పష్టత లేదని వారు ఆరోపించారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కాంట్రాక్ట్ సంస్థ తీరును నిరసిస్తూ ఆర్జీ 3 ఇంచార్జ్ శంకర్ సెక్యూరిటీ సిబ్బంది పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. తక్షణమే పెండింగ్ జీతాలను విడుదల చేయాలని, ఈపీఎఫ్ వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పదుల సంఖ్యలో అవుట్‌సోర్సింగ్ కార్మికులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేయడంతో ఆ ప్రాంతంలో కాసేపు ఉద్రిక్తత నెలకొంది, చివరకు యాజమాన్యం స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చే వరకు ఈ ధర్నా కొనసాగింది.

# హమాలీ గళం.. కడారి సునీల్‌కు పట్టం!!

- సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవం
- ఐక్యతతోనే హక్కుల సాధన
- ఐక్యంగా ఉందాం.. సమస్యలు పరిష్కరించుకుందాం
- నూతన కార్యవర్గానికి సిపిఐ, ఏఐటీయూసీ శుభాకాంక్షలు



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 22 (డిడి9 వార్త):**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కడారి సునీల్, ప్రధాన కార్యదర్శిగా ఎం. గట్టయ్య, ఉపాధ్యక్షులుగా ఎం. కుమార్, సహాయ కార్యదర్శిగా ఎం. తిరుపతి, కోశాధికారిగా బూత్కూరు పోచమల్లు, కార్యవర్గ సభ్యులుగా గుర్రాల సమ్మయ్య, ఓంకార్, మహేష్‌లు ఎన్నికైనట్లు ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బాలరాజ్ మాట్లాడుతూ......హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని, అప్పుడే హక్కులను సాధించుకోగలమని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు టేకుమల్ల సమ్మయ్య, వై. ఓమయ్య, జిల్లా అధ్యక్షులు వై.వి. రావు, మిడ్ డే మిల్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్‌లతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మిక సంక్షేమం కోసం ఈ కొత్త కమిటీ నిరంతరం కృషి చేయాలని, యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ మహాసభ జిల్లాలోని హమాలీ కార్మికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే రోజుల్లో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని నూతన అధ్యక్షులు కడారి సునీల్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ పేర్కొన్నారు.

# కేంద్ర నిధులతో సీసీ రోడ్లకు శ్రీకారం – ఏడుజర్లపల్లిలో పనుల ప్రారంభం

- ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద కోట్ల రూపాయల అభివృద్ధి పనులు





**వాజేడు, మార్చి 22 (డీడీ9 వార్త):**

వాజేడు మండలం ఏడుజర్లపల్లి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు వేగవంతమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎన్ఆర్ఈజీఎస్ (MNREGS) పథకం కింద మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఈరోజు ముత్తారం కాలనీలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి సర్పంచ్ అట్ల మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. పనుల ప్రారంభ సందర్భంగా బిజెపి నాయకులు సంప్రదాయంగా కొబ్బరికాయలు కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు కందుల రామ్ కిషోర్ మాట్లాడుతూ, వాజేడు మండలంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సుమారు 90 రోడ్లకు రూ.3 కోట్ల 55 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ఈ నిధులను సద్వినియోగం చేసుకుని, నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సాగి సీతారామరాజు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు ఎంతో ఉపశమనం కలగనుంది.

# చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతం చేయండి

- మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు రాకేష్ యాదవ్

**డి డి 9 వార్త, ములుగు :**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల వైఫల్యాలపై తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీల వైఫల్యాలకు నిరసనగా.. బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ ముట్టడి! తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన '6 గ్యారంటీల' అమలులో పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ ములుగు మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్ మాట్లాడుతూ తీవ్రంగా ఖండిస్తున్నాడు . ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక నిబంధనల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా రేపు అనగా 23 032026 రోజున చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపునిచ్చాడు.

**కాంగ్రెస్ 6 గ్యారంటీల వైఫల్యాలు ఇవే:**

మహాలక్ష్మి పథకం: మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం ఏమైంది? రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పథకానికి అనవసరపు కొర్రీలు పెట్టి మహిళలను మోసం చేస్తున్నారు. రైతు భరోసా: రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు రూ. 12,000 ఇస్తామన్న హామీలు నీటి మూటలయ్యాయి. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదు. గృహ జ్యోతి: 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో అనేక కొత్త నిబంధనలు తీసుకువచ్చి సామాన్యులకు ఈ పథకాన్ని దూరం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు: ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం, నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం హామీ కేవలం మాటలకే పరిమితమైంది. యువ వికాసం: విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు ఊసే లేదు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలమైంది. చేయూత: వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు నెలకు రూ. 4,000 పింఛన్ ఇస్తామన్న మాటను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టి, కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఈ 6 గ్యారంటీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగట్టేందుకు చేపట్టే ఈ 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత మరియు రాష్ట్ర ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను.

# పూసుర్‌లో సీసీ రోడ్లకు శ్రీకారం రూ.20 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభం

**వాజేడు, మార్చి 22 (డీడీ9 వార్త):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పూసుర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి దిశగా ముందడుగు వేసింది. ప్రభుత్వం రూ.20 లక్షల వ్యయంతో మంజూరు చేసిన సీసీ రోడ్ల పనులకు ఈరోజు సర్పంచ్ దబ్బకట్ల సుమన్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు బాధ్యతలు స్వీకరించగానే గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వాల కాలంలో లేని అభివృద్ధి ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విమర్శించడం సరికాదని, అందరూ కలిసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అలాగే, గోదావరి తీరంలో రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పూసుర్ గ్రామంలో పుష్కర ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు తోలెం రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాడి ఎల్లయ్య, వాసం హరికృష్ణ, జనగం కేశవరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జి ఓసీపి3 ,ఆర్‌జి2 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లో ముందంజ.

- **అధికారులని సిబ్బందిని కార్మికులని అభినంచిన మేనేజర్ బండి వెంకటయ్య.**



**డిడి9వార్త / రామగుండం మర్చి 23:**

రామగుండం ఓపెన్ కాస్ట్3లో రికార్డు స్థాయి బొగ్గు ఉత్పత్తి : కార్మికులను అభినందించిన జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య,సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్ ) పరిధిలో ని రామగుండం ఓపెన్ కాస్ట్3 (ఆర్ జి ఓ సి ఏం 3) గనిలో శుక్రవారం రోజున అత్యధిక ఓబి (2.35ఎల్‌బి సిఎం) మరియు 39,807 టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా సాధించి ఈ ఆర్థిక సంవత్సరం కొత్త రికార్డును నెలకొల్పారు. ఈ అద్భుతమైన విజయాన్ని సాధించి నందుకు ప్రాజెక్టు అధికారులను, గని సిబ్బందిని మరియు కార్మికులను ఏరియా జనరల్ మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ...నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో కార్మికులు ప్రదర్శించిన అంకితభావం మరియు సమష్టి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. భారీ యంత్రాల వినియోగం మరియు మెరుగైన ప్రణాళికతోనే ఈ స్థాయిలో ఉత్పత్తి సాధ్యమైందని ఆయన తెలిపారు. ముఖ్యంగా శుక్రవారం ఒకే రోజున అత్యధిక స్థాయిలో బొగ్గు తీయడం గర్వకారణమని, ఇదే స్పూర్తితో ఆర్థిక సంవత్సరం చివరి వరకు మరిన్ని విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఉత్పత్తితో పాటు రక్షణ (సేఫ్టీ ) విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేయాలని సూచించారు. ఇందుకు కృషి చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మేనేజర్ భారత్ కుమార్ ని గని కార్మికులను, సూపెర్వైసర్లను, అధికారులను మరియు సహకరించిన యూనియన్ ప్రతినిధులను, జిఎం ,బండి వెంకటయ్య ప్రత్యేకంగా అభినందించారు. గని అధికారులు, సూపర్వైజర్లు మరియు కార్మికులు సమన్వయంతో పనిచేసి గని పేరును నిలబెట్టినందుకు వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులందరికి మిఠాయి పంపిణీ చేశారు.



# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి..

- **అడవి జంతువుల వేటకోసం అమర్చిన విద్యుత్ తీగల వల్లే ప్రమాదం అని అనుమానం..**

**మణుగూరు.మార్చి 22(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని పగిడేరు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున విద్యుత్ షాక్ తో కుంజా సుమన్ అనే వ్యక్తి మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తులు అడవి జంతువులను వేటాడటం కోసం విద్యుత్ తీగలను అమర్చారు. పగిడేరు గ్రామానికి చెందిన కుంజా సుమన్ (40) అటుగా వెళ్లగా ప్రమాదవశాత్తూ విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్టు గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.



# మహబూబాబాద్‌లో తుడుం దెబ్బ సమావేశం అడ్డుకోవడం కలకలం పోలీసుల చర్యపై నేతల ఆగ్రహం

- **సమావేశానికి అనుమతి ఉన్నప్పటికీ మధ్యలోనే అడ్డుకున్నారని ఆరోపణలు**
- **ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అంటూ తుడుం దెబ్బ నేతల తీవ్ర విమర్శలు**

**మంగపేటమార్చి22డీడీ 9 వార్త**



మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ” ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన జిల్లా కమిటీ సమావేశాన్ని పోలీసులు అడ్డుకోవడం వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై తుడుం దెబ్బ జాతీయ, రాష్ట్ర నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారం డిక్లరేషన్ మేరకు రాష్ట్రవ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం కోసం కురవి మండలంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. అయితే సమావేశానికి వెళ్తున్న తుడుం దెబ్బ నేతలను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకుని, అనుమతి లేదని చెబుతూ పోలీస్ స్టేషన్లకు తరలించి బైండోవర్ చేసినట్లు నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డా. మహిపతి అరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు పోడెం బాబు, రాష్ట్ర నాయకులు కొప్పుల రవి మాట్లాడుతూ— ఇది ప్రజాస్వామ్య దేశమా లేదా అనే అనుమానం కలుగుతోందని వ్యాఖ్యానించారు. చిన్న స్థాయి సమావేశాలకు కూడా అనుమతి నిరాకరించడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు. ఇప్పటికే హాల్ బుకింగ్ చేసి, అనుమతి పొందిన తర్వాత కూడా పోలీసులు దానిని రద్దు చేయించడం, నాయకులను వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా వారు అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగం స్వతంత్రంగా పనిచేస్తుందా లేక ఇతర రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతుందా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతాల్లో తమ సమావేశాలకు భద్రత కల్పించకపోవడం, ఇతర కార్యక్రమాలకు మాత్రం సహకారం అందించడం ద్వంద్వ వైఖరిని సూచిస్తోందని నేతలు ఆరోపించారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులు, భూములు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఇకపై తుడుం దెబ్బ ఉద్యమాన్ని మరింత బలంగా కొనసాగిస్తామని, మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశాన్ని త్వరలోనే మళ్లీ నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాల అమలుకు ఉద్యమం మంగపేటలో రిలే నిరాహార దీక్షలకు పిలుపు

- **మార్చి 24న తాహసిల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు**
- **గిరిజన భూముల ఆక్రమణ, ఫారెస్ట్ అధికారుల చర్యలపై ఆగ్రహం**

**మంగపేట మార్చి 22డీడీ 9 వార్త**



ములుగు జిల్లా మంగపేట మండలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాల అమలు కోసం ఆదివాసి సంఘాలు ఆందోళనకు సిద్ధమయ్యాయి. ఆదివారం మంగపేట మండలంలోని మన్యసీమ భవనంలో మండల అధ్యక్షుడు తాటి నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మన్యసీమ పరిరక్షణ సమితి, డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య హాజరై ప్రసంగించారు. తాహసిల్ పరిధిలోని 23 రెవెన్యూ గ్రామాల్లో గిరిజనుల భూ సమస్యలు తీవ్రమైన స్థాయికి చేరుకున్నాయని ఆయన పేర్కొన్నారు. గిరిజన రైతులు సాగు చేస్తున్న భూములను ఫారెస్ట్ పరిధిలో కలపడానికి అధికారులు కందకాలు తవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనేతరులు రెవెన్యూ అధికారులకు లంచాలు ఇచ్చి పట్టా పాస్‌బుక్లు పొందుతున్నారని ఆరోపించారు. గిరిజనుల భూములను ఆక్రమించిన వారిపై పలుమార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తాహసిల్దార్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని నాయకులు విమర్శించారు. ఈ నేపథ్యంలో గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం మార్చి 24, 2026న మంగపేట తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించారు. గిరిజన పట్టా భూములపై అక్రమంగా నిర్మించిన భవనాలు, విగ్రహాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన్యసీమ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, జిల్లా నాయకులు గొప్ప చంద్రకాంత్, తోలేం సుధాకర్, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి కోరెం మొగిలి, మన్యసీమ ఉపాధ్యక్షులు పునెం రాములు, ప్రధాన కార్యదర్శి కోమరం రవి, జబ్బ నరేష్, ముక్తి రవి, జిల్లా నాయకురాలు ఇరుప అరుణ, తోలేం సౌమ్య, మండల నాయకులు నాలి సౌందర్య, వాగబోయిన లావణ్య, పునం సావిత్రి, కురుసం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలపై వల్మీడి సీతారామచంద్ర స్వామి దేవస్థాన అధికారులతో పాటు నూతన కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశం యశస్విని రెడ్డి

**పాలకుర్తి మార్చి 22(డిడి 9 వార్త)**



పాలకుర్తి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన అధికారులతో పాటు నూతన కమిటీ సభ్యులతో కలిసి శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి నిర్వహించారు ఈ సమావేశంలో దేవస్థానంలో జరిగే వార్షిక ఉత్సవాల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా ఈ నెల 27వ తేదీన జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పక్కాగా చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ఆలయ పరిసరాల శుభ్రత విద్యుత్ దీపాలంకరణ, తాగునీరు భక్తులకు సౌకర్యవంతమైన క్యూలైన్ వ్యవస్థ పార్కింగ్ సదుపాయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు అలాగే భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కూడా పేర్కొన్నారు ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి సంబంధించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలను సంప్రదాయబద్ధంగా శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు మొత్తం కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, దేవస్థాన కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేస్తేనే భక్తులకు మెరుగైన సేవలు అందించగలమని ఆమె అభిప్రాయపడ్డారు. భక్తులందరూ సౌకర్యవంతంగా ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆకాంక్షించారు

# అన్నంపల్లి ఉచిత వైద్య శిబిరం

- **భూక్య జంపన్న సేవలకు ప్రజల ప్రశంసలు**

**డి డి 9 వార్త, ములుగు :**







ములుగు జిల్లా అన్నంపల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో, శారద హాస్పిటల్ సహకారంతో డాక్టర్ ప్రశాంత్ గారి నేత్రత్వంలో డాక్టర్ ల బృందం డాక్టర్ రవళి గారు, నవీన్ గారు, చందన గారు స్టాప్ నర్సి, పవన్ గారు,నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరం గ్రామంలో విశేష స్పందనను రాబట్టింది. ఈ శిబిరంలో సుమారు 240 మంది గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను పొందారు. బీపీ, షుగర్ తదితర పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు పరిమితంగా ఉండటంతో ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేసింది. ఈ కార్యక్రమం ద్వారా భూక్య జంపన్న మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పదవి లేకపోయినా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ముందుండి సేవలు అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామస్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ స్వయంగా శిబిరం నిర్వహించడం ఆయన ప్రజల పట్ల ఉన్న కట్టుబాటును వెల్లడిస్తోంది. గ్రామస్తులు మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఇదే తొలిసారి అని, భూక్య జంపన్నలాంటి నాయకులు ఉంటే గ్రామాల అభివృద్ధి సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఉచితంగా మందులు అందించడం, వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకురావడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే వేలాది మందికి సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. మొత్తానికి, ఈ వైద్య శిబిరం ద్వారా భూక్య జంపన్న ప్రజానాయకుడిగా మరోసారి తన ముద్రను చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో జంపన్న గారితో పాటు రాజ్ కుమార్ గారు,భూక్య కళ్యాణ్ నాయక్ గారు, సతీష్ గారు, స్వామి గారు, అఖిల్ గారు, పోరిక బాలు గారు,మంగు గారు, గణేష్ గారు, పోరిక వంశీ గారు శిరీష్ గారు గ్రామ పెద్దలు యువకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి.

- **ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.**
- **మహిళలు వ్యాపారాలు చేసుకోవడానికి సువర్ణ అవకాశాలు**
- **నీటి వృధాతో మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, సీతక్క.**

**గోవిందరావుపేట, మార్చి 22 (డి డి 9 వార్త)**



గ్రామ అభివృద్ధిలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మహిళలు వ్యాపారాలు చేసుకోవడానికి సువర్ణ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, నీటి వృధాతో మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, సీతక్కఅన్నారు.ఆదివారం,మండలం లోని పస్రా గ్రామం లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రోడ్స్, డ్రైనేజీలు పరిశుభ్రత కార్యక్రమంలో, ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జల మహోత్సవం ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నీటిని వృధా చేస్తే మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని అవసరం మేరకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలని భూగర్భ జలాలను పెంపొందించుకోవడం కోసం ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలను, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెరువులను కాపాడుకుంటూనే అడవులను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యర్థాలను చెత్తను విచ్చలవిడిగా రహదారుల పైన పరిసర ప్రాంతాలలో వేయకుండా ప్రత్యేకంగా చెత్త కుండీలను ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులు నిరంతరం గ్రామ పరిశుభ్రత లో కీలకపాత్ర పోషిస్తుంటారని వారందరిని చిన్న చూపుతో చూడకుండా గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాల సభ్యులకు రుణాలను అందించి వివిధ వ్యాపారాలలో ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.పాల కొరత సమస్య తీర్చడం కోసం మహిళా సంఘాల సభ్యులు గేదెల పెంపకం పై ప్రత్యేక దృష్టి సాధించాలని దీని ద్వారా పాల సమస్య తీయడంతో పాటు వారికి ఆర్థిక ప్రయోజనాలు కూడా చేకూరతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డు కలిగిన వారు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇందిరమ్మ బీమా పాలసీ ద్వారా ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని, రేషన్ కార్డు పొందని నిరుపేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో విజయవంతంగా పారిశుధ్య పనులను నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రత పనులు నిర్వహించి పెండింగ్ ఫైల్స్ సమస్యను పరిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్చ్ 12వ తేదీన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పారిశుధ్యం, నీటిని పొదుపు పలు అంశాలలో కూడా ప్రజాప్రతినిధులు శ్రద్ధ కనపర్చాలని అన్నారు. పారిశుధ్య కార్మికులను గౌరవిస్తూ స్వచ్ఛత విషయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో పారిశుధ్యం కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సమస్య లేదని, ఏప్రిల్, మే నెలలో గ్రామాల తో పాటు గిరిజన హ్యాబిటేషన్లలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలలో భాగంగా గ్రామాలకు సమీపంలోని బావుల నుండి నీటిని ట్యాంకుల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. అటవీ ప్రాంతాలలో ఉండే గిరిజన హ్యాబిటేషన్లలో కూడా ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని అవసరమైన చోట బబుల్ క్యాన్స్ తో కూడా నీటిని అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు.నీటి పొదుపు పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు.మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక లతో కలిసి పంచాయతీ పారిశుద్ధ కార్మికులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి కే వెంకటయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు, డిప్యూటీ ఈ ఈ సునీత, పసర సర్పంచ్ సుమలత, ఎంపీఓ సుమలత, కార్యదర్శి శరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 23న,చలో అసెంబ్లీ ముట్టడి
# విజయవంతం చేయండి

- **బీజేపీ మండల అధ్యక్షులు మార్క సతీష్**

**గోవిందరావుపేట, మార్చి 22 (డిడి 9 వార్త)**



ఈ నెల 23న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావుఆధ్వర్యంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని భారీ ఎత్తున విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గోవిందరావుపేట మండల అధ్యక్షులు మార్క సతీష్ మాట్లాడుతూ, మండలం నుంచి కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. హామీల అమలులో జరుగుతున్న ఆలస్యం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోందని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు భరోసా, మహిళలకు తులం బంగారం, యువతకు స్కూటీలు, ఉద్యోగ అవకాశాలు వంటి కీలక హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రం లో సమర్థ వంతంగా ప్రజా పాలన
## సుతారి లక్ష్మన్ బాబు మంధేన వెంకటేష్.





**డిడి9వార్త / రామగుండం మార్చి 23:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహా దారులు హర్కర వేణుగోపాల్,పిసిసి మరియు రాష్ట్ర మంత్రివర్గం కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీ లు అందరూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమము కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ విభాగం నాయకులు సుతారి లక్ష్మన్ బాబు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ లు అన్నారు అభివృద్ధిని సహించ లేని ప్రతి పక్ష పార్టీ నాయకులు ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని వీరి మాటలను ప్రజలు పట్టించుకోవడం లేదు అని రాష్ట్రం లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయం ఇచ్చిన హామీలు అమలు చేయడం ద్వారా ప్రజా విశ్వాసాన్ని చూరగొంటుంది అని పేద మధ్య తరగతి ప్రజలకు అర్వహత ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు గృహ అవసరాల కోసం విద్యుత్ సరఫరా 200 యూనిట్లు ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం వెంట వెంటనే నోటిఫికేషన్ లు రాష్ట్ర వ్యాప్తంగా టి ఎస్ ఆర్ టి సి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పేద మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచితంగా 10 లక్షల రూపాయల వైద్య సేవలు రైతులకు రుణ మాఫీ రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పండించిన పంటకు గిట్టు బాటు ధరలు అమలుకు ప్రత్యేక దృష్టి ఇలా ఎన్నికల హామీల అమలు కోసం చిత్త శుద్ధి తో కృషి చేస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా... "రైతు భరోసా" నిధుల విడుదల కు ప్రభుత్వ నిర్ణయం ద్వారా.రాష్ట్రంలో ని 70 లక్షల మంది అన్నదాతల ఖాతాల్లోకి రైతు భరోసా నిధుల జమ, రైతులు రాజులా బతకాలన్న ముఖ్యమంత్రి రేవంతన్న సంకల్పంతో మూడు విడతల్లో రూ.9000 కోట్లు పెట్టుబడి సాయం ఇలా ఇచ్చిన హామీలు అమలు చేయడం ద్వారా అన్ని వర్గాల ప్రజల అభిమానం తో కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు బల పడుతుంది అని అందుకు రాష్ట్రం లో జరిగిన సర్పంచ్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల లలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని ఇట్టి విషయాలు గుర్తుంచుకుని మాట్లాడాలి అని ప్రతి పక్ష నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ విభాగం నాయకులు సుతారి లక్ష్మన్ బాబు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ లు సూచించారు. రాష్ట్రం లో బి ఆర్ ఎస్,నియంత పాలన పోయి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగుతుంది అని వారన్నారు.



# గోనెపెల్లిలో... మద్యనిషేధం!!

- **గ్రామస్తులంతా ఏకతాటిపై చేతిలో చేసివేసి ప్రమానం,,,**
- **గ్రామంలో అమ్మవద్దు,తాగవ ద్దని తీర్మానం,,,**
- **అమ్మిన తాగినా ఆ ఇంటికి ప్రభుత్వపథకాలు కట్,,**
- **ఆ ఇండ్లవాల్లతో సంబందాలు ఉండవు,,,కలిన నిర్ణయం,,,**
- **జిల్లాలోనె గొనెపెల్లి మద్యనిషే దం చరిత్రాత్మకం,,**

**ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త మార్చి 22**

రాష్టవ్యాప్తంగా మద్యం అమ్మకాలు మూడు పూవ్వులు ఆరుకాయలై సాగుతుంది, ఏ ఇంటిలో ఏ గూడెంలో చూసినా ఏ ఇంటితలుపు తట్టినా మద్యం, సారాయి తాగినవాల్లె ఉంటున్నారు,,కాని ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం గొనెపెల్లిలో మద్యనిషేదం విధిస్తుమహిళలు,,మగవాల్లు యువకులు తీర్మానించడం ఆశ్చర్యం కలిగిస్తుంది జిల్లాలొకాదు రాష్టంలొనె సంచలనం అయింది మండలకేంద్రానికి విసరిపారెసినట్లుంది అడవిలొ వాగుదాటితె గాని గోనాపెల్లి చేరెది,

**మద్యంతాగినా, అమ్మిన ఆ ఇండ్లకు గ్రామస్తులు వెల్లరు,,,!**

ఈ గ్రామంలొ మద్యంతాగినా అమ్మినా మిగతా ఇండ్లరాకపోకలు ఉండవు, ఆ ఇండ్లను వెలివేసినట్టె అని గ్రామస్తులంతా ఊరినడిబొడ్డున గుమిగుడి చేతిలొ చేయ్యేసి ప్రమానం చేశారు ఆదివారం రోజున ఈవిషయం చొటుచేసుకుంది గ్రామస్తులంతా పత్రంరాయించి తీర్మానించారు ఈవిషయాన్ని విలెకర్లకు,,పోలీసులకు,,జిల్లాకలెక్టర్ కు డి పి ఓ కు గ్రామపంచాయితీ కార్పాలయంకు తీర్మాణం ప్రతులను పంపుస్తామని తెలుపారు,,రాషిటంలొనె ఈసంఘటన సంచలనం అయింది,,ఆదివాసి గ్రామంలొ మద్యనిషేదం ప్రకటించడం ఇదే మొదటిసారి యింది,

# రైతు ఉత్సవంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు..

**మణుగూరు. మార్చి 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో ఆదివారం నాడు రైతు ఉత్సవం కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయరంగం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిరినాకి నవీన్, సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, గుట్ట మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం పూజిత మరియు మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.







# ఇవి భవనాలు కాదు దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

- **లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి**
- **అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం**

**బోనకల్,మార్చి22,(డీడీ9 వార్త):**

విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలను నిర్మించడం కోసం పెట్టే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. ఆదివారం మధిర నియోజకవర్గం లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కలియతిరుగుతూ ఆయన పరిశీలన చేశారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్,అడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విక్రమార్క. అంతేకాకుండా మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాలను పరిశీలన చేశారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దు అని ఆయన చెప్పారు.ఇవి కేవలం భవనాలు కాదు రేపటి తరాలను ఉజ్వలంగా నిర్మించే దార్శనిక దేవాలయాలుగా ఆయన అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు అధికారులు ఉన్నారు.

# ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం

- **పంచాయతీ పాలకవర్గ నిర్ణయాన్ని స్వాగతిస్తున్న, స్థానికులు,ప్రయాణికులు**

**బోనకల్,మార్చి22,(డీడీ9 వార్త):**




బోనకల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ముందడుగు వేసింది. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ట్రాఫిక్ జామ్ సమస్యను తగ్గించేందుకు వినూత్న చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా, ఇప్పటివరకు ఖాళీగా ఉన్న ఆర్‌ఓబి (ROB) బ్రిడ్జి కింద ఉన్న ఖాళీ ప్రదేశాలను వినియోగంలోకి తీసుకువచ్చే పనులను ప్రారంభించింది. మండల కేంద్రంలో గల గ్రామీణ వికాస్ బ్యాంకు దగ్గర ప్రతిరోజు రోడ్డుకి ఇరువైపులా టూ వీలర్ మరియు పెద్ద వాహనాలు పార్కింగ్ చేయడంతో రైల్వే స్టేషన్ కి వెళ్ళే ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో ఇప్పటికే బ్రిడ్జి కింద ఒక కానా వాహనదారులకు పార్కింగ్ కొరకు కేటాయించారు. అయినా సరే విపరీతమైన వాహనాలు రోడ్డుపై నిలుపు వేయడంతో ప్రయాణికులకు, స్థానికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఇది గమనించి బ్రిడ్జి కింద ఉన్న బ్యాంక్ ఎదురుగా ఒక కానాను మరియు బ్రిడ్జి చివరగా ఉన్న మరొక కానాను వాహనాలు నిలిపేందుకు ఈ ప్రాంతాలను వాహనాల రాకపోకలకు అనుకూలంగా మార్చి, ప్రత్యామ్నాయ మార్గాలుగా అభివృద్ధి చేయాలని పంచాయతీ యోచిస్తోంది. ఇప్పటికే కొన్ని కాణాల కింద కొంతమంది స్థానికులు సొంత ప్రయోజనాల కోసం అక్కడ ఉన్న చెట్లను క్రమక్రమంగా తొలగించి గేదెలను కట్టివేయడం మరియు వ్యాపారాలు చేసుకోవడం కోసం ఉపయోగించుకుంటున్నారు.అందరికీ ఉపయోగపడే స్థానిక ప్రాంతాలు కొంతమంది మాత్రమే అనుభవిస్తుండడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక పంచాయతీ పాలకవర్గం గమనించింది.ఈ చర్యతో ప్రధాన రహదారిపై ఉండే ఒత్తిడి తగ్గి, వాహనదారులకు సులభంగా ప్రయాణం చేసే వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు. స్థానిక వ్యాపారులు, ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ట్రాఫిక్ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం మాట్లాడుతూ, “ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించడమే మా లక్ష్యం. అందుకోసం అందుబాటులో ఉన్న ప్రతి వనరును ఉపయోగించుకుంటూ సమస్యలకు పరిష్కారం చూపుతాం” అని తెలిపారు. మొత్తంగా, గ్రామపంచాయతీ తీసుకున్న ఈ చర్య బోనకల్‌లో ట్రాఫిక్ సమస్యను తగ్గించడంలో కీలకంగా మారనుందనీ స్థానిక వ్యాపారులు, వాహనదారులు




సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మొక్కజొన్న పంట షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

- **సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

**బోనకల్,మార్చి22,(డీడీ9 వార్త):**

సిపిఎం బోనకల్ మండల కమిటీ సమావేశం ఆదివారం స్థానిక సిపిఎం ఆఫీస్ నందు పిల్లలమర్రి వెంకట అప్పారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు,జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు,డివిజన్ కమిటీ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ ఇటీవల వచ్చినటువంటి గాలి దుమారం వలన అనేకమంది రైతుల మొక్కజొన్న నేలకొరిగిందని వాటిని ప్రభుత్వ అధికారులు కనీసం పరిశీలించడానికి కూడా రాలేదని ఇలా ఉంది మన రాష్ట్రంలో ఉన్న రైతు ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. మండలంలో విస్తృతంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎకరానికి 27 క్వింటాల్లే కొంటామని నిబంధనను ఎత్తివేసి ఎంత పండితే అంత పంట కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి కిలారు సురేష్,మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత,గుడ్దురి ఉమా,నోముల పుల్లయ్య, తెల్లాకుల శ్రీనివాసరావు, పసుపులేటి నరేష్, దొండపాటి సత్యనారాయణ, కేతినేని నాగేశ్వరరావు, దొప్ప కొరివి వీరభద్రం, కందికొండ శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, గుడిపూడి వెంకటేశ్వరరావు, గుగులోతు



నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూడముచ్చటగా... సురగొండ య్యగుట్ట,!!



- అబ్బుర పరచెవిధంగా ఆ రాతిగుహలు,,,
- ఆ రాతిగుహల చరిత్ర ఏనాటిదో,,,
- దామెురవాయిఅడవుల్లోగుట్ట పై గల ఈ గుహలు,,,
- వరంగల్ జిల్లా అప్పటి కలెక్టర్ శాలినిమిశ్రా 1998లో వెలుగులోకి తెచ్చె,,
- దామెురవాయియువకులు ఆ గుట్టపైఆదిమానవులగుహలు చూపించె,,,
- దేశ,విదేశాల పర్యాటకులు సందర్శిస్తుండె,,,,
- కేంద్రపర్యాటక శాఖ అభివృద్ధి చేస్తె బాగుండేది,,,



**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి 22**

అడవుల్లొ విహరం వినోదం గొలిపెపర్యాటకం ,,ఎంతొసూడముచ్చటగా ఉంటుంది ఆదివారం సెలవుదినం,,ఇటు వ్యాపారస్తులు,,అటుకా లేజిస్టుడెంట్స్ ఉపాద్యా యులు,,ఏజెన్సీలొని తాడ్వాయి మండలం దామెరవాయి సూరగొం డయ్య గుట్ట అందాలు సూడతరమా ఈరాతిగు హల చరిత్ర ఏనాటిదొ అనేవిధంగా ఉన్నాయి,,, ప్రకృతివరప్రసాదమైన సూరగొండయ్య గుట్ట రక రకాల చిత్ర,విచిత్రాల గుహలు ఏసుక్రీస్తు శిలవలు గుట్టపై ఉండటం ఆశ్చర్యం కలుగుతుంది. ములు గుజి ల్లాలోని తాడ్వాయి మండ లోని దామెరవాయి సమీపం లొ సూరగొండయ్య గుట్టలొ గల ఆదిమా వుల గుహలు తనివి తీరచూసిన అక్కడి నుంచి రాలేకపోతా మనిపిస్తుంది,,అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ శాలినిమిశ్రా ఏటూరునాగారం సందర్శన లొ బాగంగా తాడ్వాయి మీదుగా దామెరవాయి చేరుకుని గుట్టను సందర్శించారు ఈగ్రామానికి చెందిన యువకులు ఆమె వెంబటి వెల్లి ఈ రాతిగుహ లను చూపించారు అప్పుడె వెలుగులొకి వచ్చాయి,

**గుట్టను సందర్శించిన దేశ,, విదేశాల పర్యాటకులు,,!!**

సూర గొండయ్య గుట్టను దేశ,విదేశాలకు నుంచి రెండురోజులుగా ఈ అడవుల్లొనె విహరిస్తున్నా రు ఈగుట్టలోని రాతిగుహలను ఓకొక్కటిగా చూస్తు పరశీలించడం పరీశోదనకు పంపారు ఇందులొ పరీశోదక సంస్థ ప్రతినిధులు కూడ ఉండటం విశేషంగా ఉంది,,అడవంతా గుట్టపై తిరిగి చూశారు కార్తీక్ మొరెబిక్షపతి మొరెనర్సం హులు,,లొడారిలక్ష్మయ్య,,గిరిజనయువకులు ,,,రమేష్,,నూశెట్టిరమేష్ ,,ఈ గుహల గురించి అడిగితెల్సుకున్నారు ఈగుట్టలొ చిత్ర,విచిత్రలవి ఏనాటిచరిత్రనొ పరీశోదనలొ తెలుస్తుందన్నారు ఆదివారం కావడంమూలంగచాలామంది ఈగు ట్టను సందర్శిస్తున్నారు జపాన్ ,మలేషియా, చత్తీష్ గడ్ ,,అమెురికా,,స్విట్జర్లాండ్ ,ఇంకా పలు దేశాల నుంచి ప్రపోసర్లు, విద్యార్థులు,,పరీశోదకులు సం దర్శించారు,,ఈగుట్టను పర్యాటక కేంద్రంగా కేం ద్రప్రభుత్వం అభివృద్ధి చేస్తె బాగుంటుందన్నారు

**ఈ గుట్టలొ గుహల చరిత్ర ఏనాటిదొ,,,!!**

సూరగొండయ్య గుట్టలొ ఉన్నటువంటి రాతిగుహల చరిత్ర ఏనాటిదొ అని వరంగల్ జిల్లా అప్పటి కలెక్టర్ శాలినిమిశ్రా అన్నారు, ఈరాతిగుహలు ఆదిమ మానవులు రాతియుగంలొ అడవుల్లొ సంచరిం చేది అప్పుడు అడవిజంతువుల వలన రక్షణకోసం ఆహరం సమకూర్చుకోవడం కోసం రాతితొ పలుర కాల వస్తువులు గొడ్డలి కొడవళ్లు చేసివాటిని వీళ్లకు దోహదపడెవిధంగా వాడుకునేదిగా తెలుస్తుందని తెలిపారు అప్పటినుంచి వెలుగులోకి వచ్చింది,ప ర్యాటక ప్రదేశంగా వెలుగులోకి దేశ,విదేశాలవాల్లు తాడ్వాయికి వచ్చి అటవీశాఖ వైల్డ్ లేఫ్ రేంజి అధి కారులు విహరికుల కోసం నాలుగువాహనాలను ఏర్పాటుచేశారు అందులొప్రయణించి ఈగుట్టను సందర్శిస్తున్నారు





# నేషనల్‌కు సెలెక్ట్ అయిన జనగామ జిల్లా విద్యార్థులు

పారా టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో జనగామ జిల్లాకు చెందిన అబ్బాస్ టైక్వాండో అండ్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థులు పాల్గొని స్టేట్ లెవెల్‌లో పతకాలు సాధించి నేషనల్‌కు సెలెక్ట్ కావడం జరిగింది. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు జి. చరణ్, బి. నిఖిల్, బానోతు స్నేహ, బానోతు శ్రేయ, సిద్దు వివిధ కేటగిరీలలో సెలెక్ట్ కావడం జరిగింది. కోచ్ ఎండి. అబ్బాస్ మాట్లాడుతూ, ఈ నెల 28, 29 తేదీలలో కర్ణాటకలో నేషనల్ లెవెల్ పోటీలకు జనగామ పారా టైక్వాండో విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగింది. ఇంకా ఎవరికైనా పారా టైక్వాండో నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న, అంగ వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తానని తెలియజేశారు. నాకు, నా విద్యార్థులకు సపోర్టుగా ఉన్న మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.







# చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతం



- ఆశ్రయ సేవా సొసైటీ నిర్వాహకులు తాళ్లూరి భానుతేజ

**బోనకల్,మార్చి22,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని ఆళ్లపాడు గ్రామంలో గ్రామ యువత సహ కారంతో ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆళ్లపాడు, చుట్టు పక్కల ప్రాంతా ల్లో ని యువత పాల్గొని రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రయ సేవా సొసైటీ నిర్వాహకులు తాళ్లూరి భానుతేజ మాట్లాడుతూ గత కొన్ని ఏండ్లుగా తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతో పాటు తల సేమియా,ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగుల కొరకు గర్భిణీ స్త్రీల కొరకు అనేక ప్రాంతాలలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ,ప్రజల కు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ వివాహానికి ముందు HBA2 పరీక్ష చేసుకోవాలని. మేనరికపు వివాహాలు నిషేధించాలని,సంపూర్ణ ఆరోగ్య వంతులు ప్రతి మూడు నెలల కు ఒకసారి రక్త దానం చేయాలని ,రక్తం అందించడం ద్వారా తలసేమియా చిన్నారులకు 15రోజుల జీవితం పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పొద్దుటూరు రవి చందర్,బుంగ నరేష్,బుంగ నరేష్.షేక్ మస్తాన్ వలి షేక్ ఈసుబ్,ఈసుబ్ వలి,ఇస్తార్,ఉద్దండు,వినయ్ కుమార్,ఉపేంద్ర ,గోపి ,సతీష్, కార్తీక్ ,గోపి తదితరులు పాల్గొన్నారు.



# కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు

**బోనకల్,మార్చి22,(డీడీ9 వార్త):**

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని మధిర వైరా నియోజకవర్గ స్థాయి తోపాటు గంపలగూడెం వత్సవాయి మండలాల కబడ్డీ క్రికెట్ పోటీలను ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు మండల కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోటకూర వెంకటేశ్వరరావు చిన్న కేసి పెద్ద వెంకయ్య గ్రామ పెద్దలు కలిసి క్రికెట్ లీగ్ మ్యాచ్లను ప్రారంభించడం జరిగింది,రాపల్లి వర్సెస్ బోనకల్ నిర్వహించగా రాపల్లి వారి గెలుపొందడం జరిగింది రేపు ఎల్లుండితో లీగ్ మ్యాచ్లు కూడా అయిపోతాయని, క్రీడాకారులు గమనించాలని గ్రామ పెద్దలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కందుల పాపారావు వేల్పుల రమేష్ నర్సింగుల నరేష్ మంద వరప్రసాద్ వేల్పుల అనిల్ మరీదు చిన్న ముత్యాలు మరీదు వేణు షేక్ నాగుల్ మీరా మంద సైదులు గుడిద రామారావు గుడిది రాము కాలసాని అయితం రాజు మరీదు వేణు మరీదువెంకన్న మరీదు రామకృష్ణ సిరిగిరి ఇస్తారు మొండితోక జమలయ్య మొండితోక ఆదాం వేల్పుల సురేష్ చింతపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థానం, ప్రభుత్వ భూముల
# కబ్జాదారుల ఆట కట్టించాలి

- **పేదల గుడిసెల జోలికొస్తే సహించం:**
- **CPIML మాస్ లైన్ రాష్ట్ర నేత కీచెన్ల రంగారెడ్డి**

**భద్రాచలం, మార్చి 22 డిడి9 వార్త**

భద్రాచలంలోని రామాలయ దేవస్థానం మరియు ప్రభుత్వ భూములను అక్రమంగా చేజిక్కించుకున్న పలుకుబడి ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని CPIML మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కీచెన్ల రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం భద్రాచలంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి**

దశాబ్దాలుగా దేవస్థానానికి చెందిన విలువైన భూములు అన్యాక్రాంతమవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. లంచగొండి అధికారుల అండదండలతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయని, వెంటనే ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. బతుకుదెరువు కోసం గుడిసెలు వేసుకుని జీవించే పేదలను ఇబ్బంది పెట్టవద్దని, కేవలం పెద్దల అక్రమ కట్టడాలపైనే చర్యలు ఉండాలని స్పష్టం చేశారు.

**పీసా చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి**

ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజన చట్టాల ఉల్లంఘన జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పీసా చట్టం ప్రకారం గ్రామసభల అనుమతి లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకూడదు. అడవి, ఇసుక, నీరు వంటి ప్రకృతి వనరులను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది," అని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్న వారు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని, లేనిపక్షంలో పార్టీ తరపున ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు సాయన్న, మునిగేల శివ ప్రశాంత్, మడకం దేవయ్య, మడివి జోగయ్య తదితరులు పాల్గొన్నారు.





# తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం ప్రారంభించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి మార్చి 22(డిడి 9 వార్త)**

టీం సాహీద్ భగత్ సింగ్ వారి ఆహ్వానం మేరకు హైదరాబాద్‌లో తలసేమియా బాధిత పిల్లల కోసం నిర్వహించిన 6వ వార్షిక రక్తదాన శిబిరాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా బాధిత పిల్లలకు రక్తదానం జీవనాధారమని ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేయగా నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు



# బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ లకు మొండిచేయి..

- **కాంగ్రెస్ ప్రభుత్వంపై బి ఆర్ ఎస్ ఆగ్రహం..**

**మణుగూరు. మార్చి 22(డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని గుట్టమల్లారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు జరిగిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు బడ్జెట్ వైఫల్యాలను ఎండగట్టారు. వారు మాట్లాడుతూ.. బడ్జెట్ కేటాయింపులు అమలు లేకపోవడం విచారకరమన్నారు. ఎస్సీ ఎస్టీ లకు రూ.11,783 కోట్లు మరియు రూ.7,937 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఈ నిధులు హరిజన, గిరిజన గూడాలు,తండాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సరైన విధంగా వినియోగం కాలేదని ఆరోపించారు. హరిజన,గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం పెరుగుతోందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పేరుతో కేటాయించిన నిధులు ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల ఎస్సీ ఎస్టీ లకు తీరని నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం ద్వారా లబ్ధిదారులకు 10లక్షల రూపాయలు అందించిందని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు అంబేద్కర్ అభయహస్తం పేరుతో 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకూ అమలుచేయకపోవడం ప్రజలను నిరాశకు గురిచేసిందని వారు విమర్శించారు.మహిళలకు 25,000 వేలు ఆర్థిక సహాయం ఇస్తామని ప్రకటించి అమలు చేయలేదని ఆరోపించారు.రైతులకు రూ.15,000 రైతు భరోసా ఇస్తామని చెప్పి పూర్తి స్థాయిలో అమలుచేయలేదని తెలిపారు.నిరుద్యోగ యువతకు 4,000 రూపాయల నిరుద్యోగభృతి, రెండు లక్షల ఉద్యోగాలు వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు.ఆటోడ్రైవర్లకు 12,000 రూపాయలు ఆర్థిక సహాయం ఇస్తామని ప్రకటించి అమలు చేయలేదని ఆరోపించారు. ఈ అంశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఏ దిశగా తీసుకెళ్తున్నారనే విషయంపై ప్రజల్లో ఆందోళన నెలకొంది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు వట్టం రాంబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సకిని బాబూరావు, ఎస్సీ సెల్ నాయకులు వేర్పుల సురేష్, గుంటక ఏశావు,మండారి సతీష్,బూర్గుల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ బకాయిలను వెంటనే చెల్లించాలి కొత్త గనులు ప్రారంభించాలి.

- **ఖని లో జరిగిన సేవ్ సింగరేణి పోరు జాత మీటింగ్ లో ఏఐటియుసి నాయకులు.**

**డిడి9వార్త / రామగుండం మర్చి 23:**



సింగరేణి సంస్థ కు రావాల్సిన 51 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్త గనులు ప్రారంభించాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్ రాజ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని చౌరస్తా లో జరిగిన సేవ్ సింగరేణి పోరు జాత కార్నర్ మీటింగ్ లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించడం లో యాజమాన్యం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. ముఖ్యంగా సింగరేణి లో రాజకీయ జోక్యం వల్ల కొత్త గనులు రావడం లేదని, ఉన్న గనులు మూసివేత కు దగ్గరలో ఉన్నాయని, వెంటనే కొత్త గనులను ప్రారంభించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి చెల్లించాల్సిన 51 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా సంస్థ ను నిర్వీర్యం చేస్తుందని వారు ఆరోపించారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఏసిబి విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డు ను వెంటనే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటులకు ఉద్యోగాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లే ఇవ్వడం లేదని వారు ఆరోపించారు, వెంటనే వారికి ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం ఏఐటియుసి తో జరిపిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో ఒప్పుకున్న డిమాండ్ లను అమలు చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు, వెంటనే ఒప్పుకున్న డిమాండ్ లను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల కు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్ లపై సింగరేణి వ్యాప్తంగా మార్చి 30 వరకు ఏఐటియుసి సేవ్ సింగరేణి పోరు జాత ను నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. యాజమాన్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఎప్రిల్ లో సమ్మెకు పిలుపు నిస్తామని వారు హెచ్చరించారు. ఇట్టి సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ అధ్యక్షత వహించగా నాయకులు వీరభద్రం, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య, కవ్వంపల్లి స్వామి, బాజీసైదా, కనకరాజు, సూర్య, సంకె అశోక్, మాదన మహేష్, రంగు శ్రీను, ఎం.ఎ.గౌస్, విజయలక్ష్మి, ఓదెమ్మ తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు గోదావరిఖని భాస్కర్ రావు భవన్ నుంచి ప్రధాన రోడ్డు మీదుగా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారులు కన్నం లక్ష్మి నారాయణ, లెనిన్, మోహన్, జాలిగం రాజు, రాంచందర్, చంద్ర మోహన్ లు విప్లవ గేయాలు ఆలపించారు.

# వాడుకలో ఉన్న సైడ్ కాలువను పూడ్చివేత...

- **సైడ్ డ్రైన్ పూడ్చివేతతో మురికి నీరు నిల్వ**
- **తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు**
- **పంచాయతీ కార్యదర్శి నోటీస్ ఇచ్చిన పట్టించుకోని వ్యక్తి**

**బోనకల్,మార్చి22,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్ )గ్రామానికి చెందిన కనగాల వీరభద్రరావు గ్రామంలో గత 30 సంవత్సరాలుగా వినియోగంలో ఉన్న సైడ్ కాలువను ట్రాక్టర్ ద్వారా మట్టితో అక్రమంగా పూడ్చివేసిన ఘటన గ్రామంలో తీవ్ర వివాదానికి కారణమైంది. కాలువ మూసివేయడం వల్ల మురికి నీరు బయటకు వెళ్లకుండా నిలిచిపోవడంతో ఆరో వార్డు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాట్లు పేర్కొన్నారు.ఈ విషయంపై గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సర్పంచ్, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కలిసి సంబంధిత వ్యక్తికి నోటీసు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు పూడ్చిన మట్టిని తొలగించక పొగపైగా, పంచాయతీ సిబ్బంది,స్థానిక ప్రజలను బెదిరిస్తూ మాట్లాడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. తాను కలెక్టర్ వద్ద నుండి అనుమతి తీసుకున్నానని కనగాల వీరభద్రరావు పేర్కొంటున్నప్పటికీ,దీనికి సంబంధించిన అధికారిక ధృవీకరణ ఇప్పటివరకు సమర్పించలేదు అని పంచాయతీ వర్గాలు తెలిపాయి. అలాగే స్థానిక వార్డు మరో సభ్యుడు ఆయనకు మద్దతు ఇస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.ఈ అంశంపై పంచాయతీ కార్యదర్శి మురళీ స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ,పరిశీలిస్తామని తెలిపి దాదాపు 20 రోజులు గడిచినా పోలీస్ వారు చర్యలు చేపట్టలేదని తెలిపారు.కాలువ పూడ్చివేత కారణంగా మురికి నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అక్రమంగా పూడ్చిన మట్టిని తొలగించి కాలువను ఎప్పటి మాదిరిగానే పునరుద్ధరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని గ్రామ పంచాయతీ పాలకవర్గం కార్యదర్శి హెచ్చరించిన్నట్లు తెలిపారు.



# అడవుల సంరక్షణతోనే సుస్థిర భవిష్యత్తుకు పునాది.

- **స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే మూలాధారం.**
- **ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.**
- **అడవుల సంరక్షణ అందరి బాధ్యత.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.**




**గోవిందరావుపేట, మార్చి 22 (డిడి 9వార్త)**

అడవుల సంరక్షణతోనే సుస్థిర భవిష్యత్తుకు బలమైన పునాది లభిస్తుందని,స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే మూలాధారంగా ఉంటాయని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలను నాటాలని,అడవుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.ఆదివారం గోవిందరావు పేట మండలం పస్రా అటవీ శాఖ కార్యాలయంలో ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన అడవుల సంరక్షణ ఆవశ్యకత అవగాహన ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే మూలాధారమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలను నాటాలని అడవుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు. పంటలు సమృద్ధిగా పండాలన్న రైతులకు సరిపడా వర్షపాతం నమోదు కావాలన్నా అడవులే కీలక పాత్ర పోషిస్తాయని అడవులు అంతరించిపోతే మానవ మనుగడ సైతం అంతరించిపోతుందని తెలిపారు. చతిస్గడ్ ప్రాంతంలో ఇప్ప చెట్లను దైవంగా భావిస్తూ వాటిని అక్కడి ప్రజలు సంరక్షించుకుంటారని అన్నారు. అడవుల ద్వారా గిరిజనులకు గిరిజనేతరులకు అనేక లాభాలు ఉంటాయని స్థానిక గిరిజనులు సైతం అటవీ ఉపాధి పొందుతున్నారని అన్నారు.అడవిని సంరక్షించడంలో అటవీ శాఖ అధికారులకు స్థానిక ప్రజలు యువకులు సహాయ సహకారాలు అందించినప్పుడు పూర్తిస్థాయిలో అడవుల రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. కొంతమంది స్వలాభం కోసం వేసవి కాలంలో అడవులకు నిప్పు పెట్టడం వల్ల మొక్కలు, ఔషధ గుణాలున్న చెట్లు కాలిపోతున్నాయని, వన్యప్రాణులను వేటాడడం, చెట్లను నరకడం వంటి కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అటవీ దినోత్సవం వేడుకలకే పరిమితం కాకూడదని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు, రోడ్డు పక్కన, చెరువు గట్ల వెంట మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి కోరారు. ములుగు జిల్లాను అటవీ సంరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక అడవి శాతం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు.స్వచ్ఛమైన ప్రకృతి రమణీయమైన వాతావరణం ములుగు ప్రాంతంలో కలిగి ఉంటుందని అన్నారు. అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించాలంటే అడవులే కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.అనంతరం జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ ములుగు ప్రాంతం అధిక అటవీ విస్తీర్ణం కలిగి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అడవుల సంరక్షణ ప్రథమ కర్తవ్యం గా అటవీ సిబ్బంది విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగా అడవులకు ముప్పు వాటిల్లే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం అడవుల సంరక్షణ ఆవశ్యకత అవగాహన ర్యాలీ కార్యక్రమంలో మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, శిక్షణ ఐ ఎఫ్ ఎస్ ప్రధమేష్ కేశవ్, తాడ్వాయి ఎఫ్ డి ఓ వజ్రారెడ్డి, ఏటూర్ నాగారం ఎఫ్ డి ఓ రమేష్, పసర సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సంజన రెడ్డి,పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అటవీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌కు పద్మశాలీల పిలుపు

**జనగామ, మార్చి 22(డిడి 9వార్త )**

పద్మశాలి, చేనేత కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించే మహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం మాట్లాడుతూ, తరతరాలుగా కులవృత్తిని ఆధారంగా చేసుకుని జీవిస్తున్న చేనేత కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా చేనేత కార్మికుల జీవన పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత భరోసా, నేతన్నల భీమా, సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణమాఫీ, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించడం వంటి కీలక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని, అందరూ సమన్వయంతో ఉద్యమంలో పాల్గొనాలని కోరారు.



# 27న మణుగూరులో "సేవ్ సింగరేణి" పోరు జాత కార్యక్రమన్ని జయప్రదం చెయ్యండి..

- **సింగరేణి భవిష్యత్తుకై -- కార్మికుల భద్రతకై..**
- **మార్చి 27న ఉదయం 6గంటలకు "పోరు జాత" మణుగూరుకు రాక..**
- **మార్చి 27న ఉదయం 7గంటలకు AITUC ఆధ్వర్యంలో అన్ని మైన్లపై మరియు డిపార్ట్మెంటులల్లో గేట్ మీటింగ్...**
- **ఎర్ర చొక్కాలతో ఎర్ర జెండాలతో..**
- **మణుగూరులో మార్చి 27న ఉదయం 9:00లకు భారీ ప్రదర్శన**

**మణుగూరు. మార్చి 22(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. కొత్త ప్రాజెక్టుల సాధన,డిపెండెంట్ ఉద్యోగాలు,కార్మికుల సొంత ఇంటి పథకం,పెర్క్స్ పై ట్యాక్స్ చెల్లింపులు,మైనింగ్, ట్రేడ్స్ మెన్ సమస్యల పరిష్కారానికి,కాంట్రాక్టు కార్మికుల హై పవర్ వేతనాలు,22జి ఓ అమలు,PK OC2 డిప్ సింగరేణికే కేటాయింపు జరగాలని,సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారం,సింగరేణిని రక్షించుకోవడం మొదలగు అంశాలపై జరిగే "సేవ్ సింగరేణి పోరు జాత" శ్రీరాంపూర్ నుండీ AITUCఆధ్వర్యంలో మార్చి 18న ప్రారంభమైన జాత గోలేటి మాదారం, బెల్లంపల్లి మందమర్రి, రామకృష్ణపూర్,గోదావరిఖని భూపాలపల్లి మీదుగా మార్చి 27న మణుగూరుకి వస్తున్న సందర్భంగా.. జాతాకి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుదామని,పోరాటానికి సిద్ధం అవుదామని కార్మికులు, మహిళా కార్మికమణులు, కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ AITUC మణుగూరు బ్రాంచి కార్యదర్శి Y.రాంగోపాల్ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.



# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ, మార్చి 22 (డిడి 9 వార్త):**

లింగాల ఘనపూర్ మండలం పటేల్ గూడెం గ్రామంలో ఇందిరమ్మ గృహాన్ని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు. లబ్ధిదారు నీల గోపాల్ కుటుంబంతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేదలకు స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని అన్నారు. గ్రామ అభివృద్ధిపై హామీలు ఇస్తూ, 15ఎల్ కాలువ ద్వారా సాగు నీరు అందించే చర్యలు తీసుకుంటామని, వారం రోజుల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదనంగా 20 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయిస్తామని వెల్లడించారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి జాతీయ రహదారి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుచ్చయ్య, మాజీ జడ్పిటిసి గుడి వంశీ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.








# కరాటే పోటీలతో నిండిన కాఫీడ్ స్వచ్ఛంద సంస్థ గ్రౌండ్..

- **రెండు జిల్లాల నుంచి భారీగా పాల్గొన్న క్రీడాకారులు..**
- **బ్లాక్ బెల్ట్ మాస్టర్ల సమక్షంలో ఘనంగా టోర్నమెంట్ నిర్వహణ..**

**మార్చి 22 డిడి9 వార్త వెంకటాపురం.**

సూర్య ఫోటోకన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫీడ్ స్వచ్ఛంద సంస్థ గ్రౌండ్లో ఆదివారం ఇంటర్ జోనల్ కరాటే ఛాంపియన్షిప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అకాడమీ ఫౌండర్ మరియు తెలంగాణ పోలీస్ ట్రైనింగ్ క్యాంప్ టెక్నికల్ డైరెక్టర్ పాయం సురేష్ గ్రాండ్ మాస్టర్ అధ్యక్షత వహించగా, టోర్నమెంట్ ఆర్గనైజర్ గొంది హనుమంతు సమన్వయం చేశారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా కాఫీడ్ డైరెక్టర్ లుర్ద్ రాజ్ హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ములుగు జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుండి సుమారు 300 మంది కరాటే క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. జూనియర్ మరియు సబ్ జూనియర్ విభాగాలలో బాలురు, బాలికల కోసం కుమిటి మరియు కట విభాగాల్లో పోటీలు నిర్వహించగా, విజేతలకు గోల్డ్, సిల్వర్ , బ్రాంచ్ పథకాలు అందజేశారు. ఈ టోర్నమెంట్ నిర్వహణలో అకాడమీ జాయింట్ సెక్రెటరీ పి. సూర్యనారాయణ కీలకపాత్ర వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో బాలికల ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను అభ్యసించాలని అన్నారు. అకాడమీ ద్వారా ప్రతిరోజు శిక్షణ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మరియు భద్రాద్రి జిల్లాకు చెందిన సుమారు 30 మంది సీనియర్ బ్లాక్ బెల్ట్ మాస్టర్లు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.



# 41వ డివిజన్‌లో ప్రధాన నాలా పునర్నిర్మాణం చేపట్టాలి

- **ప్రధాన నాలా జామ్‌తో ప్రజలకు ఇబ్బందులు**
- **శానిటేషన్ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి**
- **బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని మేయర్‌ను కలిసిన సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 22 (డిడి9 వార్త):**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల పొడవు గల ప్రధాన నాలా ఇండ్ల మధ్యగా ప్రవహిస్తోంది. నాలా తరచూ జామ్ అవ్వడం వల్ల దుర్వాసన వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శానిటేషన్ చర్యలు వెంటనే చేపట్టాలి గతంలో నాలా శుద్ధి పనులు సరిగా జరగకపోవడంతో, మేయర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని శానిటేషన్ విభాగం ద్వారా వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూర్య కోరారు. సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ నాలా అనేక చోట్ల దెబ్బతిన్నది. దీని కారణంగా సమీప ఇళ్ల పునాదులకు ప్రమాదం ఏర్పడుతోందని తెలిపారు. నాలా పునర్నిర్మాణం పై డిమాండ్ ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 41వ డివిజన్‌లోని ప్రధాన నాలాను పూర్తిగా పునర్నిర్మించాలని సూర్య డిమాండ్ చేశారు. ప్రధాన నాలాకు అనుసంధానంగా ఉన్న చిన్న కాలువలు కూడా నిర్మించాల్సిన అవసరం ఉందని, వాటిపై కూడా దృష్టిసారించాలని మేయర్‌ను కోరారు. డివిజన్‌లో ఖాళీగా ఉన్న స్థలంలో సుమారు 150-200 కుటుంబాలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై స్పందించిన మేయర్ మహంకాళి స్వామి గారు త్వరలోనే డివిజన్‌ను సందర్శించి, సూచించిన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.







# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ – యశస్విని రెడ్డి

- **వివిధ మండలాల మొత్తం 323 చెక్కుల ద్వారా రూ.1,18,52,000 విలువైన ఆర్థిక సహాయం**

**పాలకుర్తి మార్చి 22(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి (CMRF) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వివరించిన ప్రకారం తొర్రూరు మండలానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ.16,94,000 మంజూరు చేయబడింది అదేవిధంగా తొర్రూరు పట్టణానికి 9 చెక్కుల ద్వారా రూ.3,26,500 అందించారు దేవరుప్పుల మండలానికి చెందిన 44 చెక్కులకు సుమారు రూ.17,30,500 మంజూరు చేయగా కొడకండ్ల మండలంలోని 34 మంది లబ్ధిదారులకు రూ.9,60,000 అందజేశారు పాలకుర్తి మండలానికి చెందిన 95 చెక్కుల ద్వారా రూ.33,96,000 మంజూరు కాగా రాయపర్తి మండలంలోని 66 చెక్కులకు రూ.25,70,500 అందించారు. పెద్దవంగర మండలంలోని 31 మంది లబ్ధిదారులకు రూ.9,74,000 మంజూరు చేయబడింది వివిధ మండలాల మొత్తం 323 చెక్కుల ద్వారా రూ.1,18,52,000 విలువైన సీఎం సహాయనిధిని ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి ఒక గొప్ప ఆధారంగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు





# అధైర్య పడొద్దు అండగా ఉంటాము..

- **వృద్ధ మహిళ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం..**
- **ఉదారత చాటుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు..**

**మార్చ్ 22 డిడి9 వార్త వెంకటాపురం.**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం పత్రాపురం పంచాయతీ పాలెం గ్రామానికి చెందిన రేగ సమ్మక్క అనే ఆదివాసి మహిళ అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ,మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జునరావు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామానికి చేరుకొని పార్థివ దేహం పై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం సయ్యద్ హుస్సేన్ కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడకండి అండగా ఉంటామని తెలియజేశారు. అంత్యక్రియల నిమిత్తం రూ.5000 నగదును కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. గిరిజన సంక్షేమ పథకాల ప్రకారం మృతురాలి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# సి ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..

- **రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసిన రైతులు..**

**మణుగూరు. మార్చి 22(డి డి 9వార్త)**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో భాగంగా... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నర్మెట్టలో జరిగిన ప్రజాపాలనలో రైతు ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొని ఆయిల్ ఫామ్ కర్మాగారానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మణుగూరు మండలం,గుట్ట మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియచేశారు. అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ పోసాన్ పల్లి రాజు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డీడీ 9 వార్త :**

జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన నిధులతో గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులను స్థానిక సర్పంచ్ పోసాన్ పల్లి రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మిస్తున్న డ్రైనేజీ సిసి రోడ్ల వల్ల గ్రామంలో 80% సమస్య పరిష్కారం అవుతుందన్నారు ఎక్కడ నీళ్లు ఆగకుండా వెళ్లడానికి అవకాశం ఉందన్నారు గతంలో డ్రైనేజీ లు లేకపోవడం వల్ల నీళ్లు రోడ్లమీద ఆగి దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యాలకు గురయ్యారని అన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న మోరీలను గ్రామ ప్రజలందరూ సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. అనవసరమైన చెత్తను డ్రైనేజీ లో వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్క రాజు నాగరాజు వార్డు మెంబర్లు కొంతం రామచంద్రం పోసానిపల్లి కిష్టయ్య వడ్లకొండ భార్గవి మహేష్ గ్రామ పెద్దలు తలకుల శ్రీశైలం కొంతం లక్ష్మయ్య, దువ్వల యాదగిరి,మహేష్ మెండే కనకయ్య అక్కరాజు రాజయ్య అక్కరాజు కనకయ్య, వడ్లకొండ కిష్టయ్య హన్మండ్ల కనకయ్య కొంతం కిష్టయ్య పోసాన్ పల్లి రమేష్ పోసాన్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వంటేరు ప్రతాప్ రెడ్డి

- **అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్ష**

**డీడీ 9 వార్త**
**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు సేవ భావానికి ప్రతికాగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి సిరి సంపదలు సంతోషాలు విరాజిలాలని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ముస్లిం లకు పెద్ద పీట వేసిందని ముస్లిం కోసం ఎన్నెన్నో సంక్షేమ పథకాలు ప్రావేశ పెట్టిందని అన్నారు.ముస్లింకు షాదీ మొబారక్ ద్వారా పేద ముస్లింకు అండగా నిలచ్చిందని అన్నారు. ఇమామ్ మసీదులకు వేతనాలు ఇచ్చామని న్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ గణేష్ మాజీ ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజ్ నాయకులు చిలుకూరు మధుసూదన్ రెడ్డి వార్డ్ నెంబర్లు బతిని శ్రీనివాస్ ఎండి ఇస్మాయిల్ బచ్చలి భాస్కర్ మచ్చ బాబు డబ్బు సాయికుమార్ నాయకులు దాచారం కనకయ్య దండే భాస్కర్ నాగరాజ్ అడ్డు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# బంకుల్లో "నిల్"... బ్లాక్‌లో "ఫుల్"!

- **ఇంధన కొరతతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు**
- **మంగపేట మండలంలో పెట్రోల్, డీజిల్ సంక్షోభం**
- **బంక్‌లకు వెళ్లిన వారికి "స్టాక్ లేదని"సమాధానం**
- **బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయం**
- **గ్యాస్ సిలిండర్ల విషయంలోనూ ఇదే పరిస్థితి**
- **గృహ వినియోగానికి సిలిండర్లు దొరకక ఇబ్బందులు**
- **వ్యాపార రంగంలో మాత్రం విరివిగా వినియోగం**
- **బ్లాక్ మార్కెట్ దందాపై చర్యలు తప్పనిసరి**
- **టాస్క్ ఫోర్స్ విభాగం చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**






**మంగపేట, మార్చి22 డీడీ 9 వార్త**

మంగపేట మండలంలో గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత తీవ్ర రూపం దాల్చింది. బంకులకు వెళ్లిన ప్రజలకు "స్టాక్ లేదు" అనే సమాధానం తప్ప మరొకటి లభించడం లేదు. అయితే ఇదే సమయంలో బ్లాక్ మార్కెట్‌లో మాత్రం ఇంధనం లభ్యత పెరిగి, అది కూడా అధిక ధరలకు అమ్ముడవుతున్న పరిస్థితి స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, ముడి చమురు సరఫరాలో అంతరాయం వంటి కారణాలతో ఇంధన కొరత ఏర్పడినప్పటికీ, స్థానికంగా జరుగుతున్న వ్యవహారాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బంక్‌లలో అధికారికంగా "నిల్" అని చెప్పబడుతున్న ఇంధనం, బ్లాక్ మార్కెట్‌లో "ఫుల్"గా ఎలా లభ్యమవుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం.. కొంతమంది పెట్రోల్ బంక్ నిర్వాహకులు నేరుగా ఇతర వ్యాపారులకు ఇంధనాన్ని మళ్లించి, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వినికిడి. దీంతో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతుండగా,అక్రమ వ్యాపారులు లాభాలు గడిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక గృహ వినియోగానికి ఉద్దేశించిన వంట గ్యాస్ సిలిండర్ల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందని సమాచారం. గృహ అవసరాల కోసం సిలిండర్లు అందుబాటులో లేకపోయినా, హోటళ్లు మరియు వ్యాపార రంగాల్లో మాత్రం విరివిగా వినియోగంలో ఉండటం గమనార్హం. ఇది స్పష్టంగా నిబంధనల ఉల్లంఘనగా భావిస్తున్న ప్రజలు, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు. సామాన్యులకు ఇంధనం దొరకక, బ్లాక్ మార్కెట్‌దారులు దోపిడీకి పాల్పడటం ఎంతవరకు సమంజసం?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే టాస్క్ ఫోర్స్ అధికారులు రంగంలోకి దిగిపట్టి, బంకులపై అకస్మిక దాడులు నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెలికి తీయాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల నిత్య జీవితానికి అత్యవసరమైన ఇంధన సరఫరా విషయంలో ఇలాంటి అక్రమాలు కొనసాగితే, పరిస్థితి మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకుంటారా? లేక బ్లాక్ మార్కెట్ దందా ఇదేలా కొనసాగుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం కోసం మంగపేట మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ప్రతి నీటి బొట్టును వీరు ఒడిసిపట్టుకొని, కాపాడుకుంటున్నారు...

- **90 ఫ్లాట్స్ లోని 3 వేల మంది సంకల్పంతో నీటి కరువు పరార్..**
- **నీటి ట్యాంకర్లకు గుడ్ బై...27 ఇంకుడు గుంతలతో పెరిగిన భూగర్భజలాలు**
- **నగరానికి ఆదర్శంగా బోయిగూడ ఎంఎన్కే అపార్ట్ మెంట్ వాసులు**






**సికింద్రాబాద్, మార్చి 22 ( డీడీ 9 వార్త ) :**

భూమ్మీద నీరు విస్తారంగా ఉన్నప్పటికీ, తాగునీటి కొరత మాత్రం రోజురోజుకు తీవ్రమవుతోంది. ప్రతి వేసవిలో నగరాల్లో నీటి కోసం ప్రజలు పడే ఇబ్బందులు అందరికీ తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో నీటి సంరక్షణ ఎంతో ముఖ్యమని గుర్తించిన హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్ బోయగూడ ప్రాంతంలోని అపార్ట్ మెంట్ వాసులు ఆదర్శంగా నిలుస్తున్నారు.బోయగూడలోని ఎంఎన్కే సెంట్రల్ కోర్టు అపార్ట్‌మెంట్ వాసులు నీటి ప్రతి బొట్టును విలువైనదిగా భావిస్తూ వినూత్న చర్యలు చేపట్టారు. ఆరు వేల గజాల విస్తీర్ణంలోని మొత్తం 90 ఫ్లాట్లు ఉన్న ఈ అపార్ట్‌మెంట్‌లో సుమారు 3,000 మంది నివసిస్తున్నారు. గతంలో ప్రతి వేసవిలో నీటి ట్యాంకర్ల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అపార్ట్‌మెంట్ వాసులు కలిసి 2014 సంవత్సరంలో ఏడు ఫీట్ల లోతుతో గ్రౌండ్ ఫ్లోర్ లో చిన్న ఇంకుడు గుంతలు 23, సెల్లార్ లో 20 ఫీట్ల లోతుతో పెద్దవి రెండు, మెయిన్ గేట్ ఎంట్రన్స్ లో 200 ఫీట్ల లోతుతో రెండు ఇంజక్షన్ బోర్ ఇంకుడు గుంతలు మొత్తం 27 వర్షపు నీటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకున్నారు. వర్షపు నీటిని భూమిలోకి చొప్పించి భూగర్భ జలాలను పెంచే విధంగా ఈ ఏర్పాట్లు చేశారు. ఫలితంగా 500 ఫీట్ల లోతున నీరు ఉన్న వీరి మూడు బోర్లు ఎండిపోవడం తగ్గి, వేసవిలో కూడా తగినంత నీరు 200 ఫీట్ల లోతులోనే అందుబాటులోకి వచ్చింది.ఇంకుడు గుంతల వల్ల ట్యాంకర్లపై ఆధారపడే అవసరం దాదాపు లేకుండా పోయింది. నీటి కోసం ఖర్చయ్యే డబ్బు ఆదా కావడంతో పాటు, పర్యావరణ పరిరక్షణలో కూడా ఈ అపార్ట్‌మెంట్ వాసులు కీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ జీ హనుమాన్లు మాట్లాడుతూ..."ప్రతి ఒక్కరూ నీటి విలువను గుర్తించి సంరక్షణ చర్యలు తీసుకుంటేనే భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించగలం" అని తెలిపారు.ఈ ప్రపంచ జల దినోత్సవం నాడు బోయగూడ ఎంఎన్కే అపార్ట్‌మెంట్ వాసుల ప్రయత్నం మనందరికీ స్ఫూర్తిదాయకం. ప్రతి ఇంటి, ప్రతి కాలనీ ఈ విధమైన చర్యలు తీసుకుంటే నీటి సమస్యను గణనీయంగా తగ్గించవచ్చని అపార్ట్ మెంట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వీ.శ్రీనివాసన్, సెక్రటరీ సేతు మాధవరావు, మెంబర్లు రంగనాయకమ్మ, రామేశ్వర్ లు అన్నారు.